# క్రమబద్ధ మార్కెట్లు.. సక్రమ విక్రయాలు

**వ్యవసాయదారుడు తన ఉత్పత్తులను మార్కెట్లకు చేరవేయడానికి, సరసమైన ధరలకు అమ్ముకోవడానికి అవసరమైన సౌకర్యాల కల్పనే వ్యవసాయ మార్కెటింగ్‌గా పేర్కొంటారు. క్రమబద్ధ మార్కెట్లు రైతులకు ఎంతో మేలు చేకూరుస్తున్నాయి. సింహభాగం విక్రయాలు జరుపుతూ అక్రమ వ్యాపారుల పద్ధతులకు చెక్ పెడుతున్నాయి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు, లక్షణాలు, లోపాలు తదితర వివరాలు తెలుసుకుందాం.**



గ్రూప్స్ ప్రత్యేకం
ఎకానమీ

**వ్యవసాయ మార్కెటింగ్ ఆవశ్యకత**

1. ఆహార పదార్థాలు దేశమంతటా పంపిణీ చేయడానికి మార్కెటింగ్ సౌకర్యాలు అవసరం
2. పరిశ్రమలకు ముడి పదార్థాలు సమకూర్చేందుకు మార్కెటింగ్ సౌకర్యాలు అవసరం
3. గిట్టుబాటు ధర లభించినప్పుడే రైతు ఉత్పత్తిని కొనసాగిస్తాడు. కాబట్టి మార్కెటింగ్ సౌకర్యాలు అవసరం దీని కోసం గిడ్డంగులు, రవాణా, గ్రేడింగ్, సమాచారం మొదలగు సౌకర్యాలు అవసరం

**వ్యవసాయ మార్కెటింగ్ దశలు**

వ్యవసాయ మార్కెంటిగ్ ప్రక్రియలో 1. అసెంబ్లింగ్, 2. తారతమ్య నిరూపణ, ప్రామాణీకరణ, 3. ప్రాసెసింగ్, 4. అంతిమ వినియోగదారులకు చేరవేత అనే నాలుగు ప్రధాన దశలున్నాయి.

1. Assembling– వేర్వేరు స్థలాల్లో రైతు పండించిన పంటను ఒకే చోటుకు చేర్చడం
2. Grading – పంట నాణ్యతను బట్టి వేరు చేయడం
3. ప్రామాణీకరణ– వేరు చేసిన ఉత్పత్తిని వరుస క్రమంలో అమర్చడం
4. Processing – వ్యవసాయోత్పత్తులను వినియోగానికి అనుగుణంగా మార్చడం
5. Packing – ప్రాసెసింగ్ చేసిన పంటను కొంత కాలం నిల్వ ఉంచడానికి Packing చేస్తారు
6. పంపిణీ– ప్రాసెసింగ్ చేసిన పంటను టోకు, చిల్లర వ్యాపారులకు చేర్చడం

**విక్రయం కాగల మిగులు**

- రైతు తాను పండించిన పంటలో స్వయం వినియోగం, విత్తనాలు ఇతర అవసరాలకు సరిపోగా మార్కెట్‌లో అమ్మడానికి మిగిలిపోయిన వ్యవసాయ ఉత్పత్తిని 'విక్రయం కాగల మిగులు' అంటారు. దీన్ని రైతు మార్కెట్‌కు తరలించి అమ్ముకుంటాడు.

**వ్యవసాయ మార్కెటింగ్**

- విక్రయం కాగల మిగులును సరైన ధరకు అమ్ముకోవడానికి వ్యవసాయదారుడికి కల్పించిన సౌకర్యాల కల్పనే 'వ్యవసాయ మార్కెటింగ్' అంటారు. ఇందులో రవాణా సౌకర్యాలు, సమాచార వ్యవస్థ, గిడ్డంగుల సదుపాయాలు మొదలగు అంశాలుంటాయి.

**దేశంలో వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ లక్షణాలు**

1. **ప్రాథమిక మార్కెట్లు:** వీటినే దక్షిణాది రాష్ట్రాల్లో 'షాండీలు' అంటారు. ఇవి గ్రామ సంతలు. వీటిని 'స్థానిక మార్కెట్లు' అని కూడా పిలుస్తారు. ఉత్తరాది రాష్ట్రాల్లో హాట్ బజార్ అంటారు. ప్రస్తుతం ప్రాథమిక మార్కెట్లు 27,294 ఉన్నాయి.
2. **ద్వితీయ మార్కెట్లు:** వీటిని టోకు లేదా అసెంబ్లింగ్ మార్కెట్లు అంటారు. మండీలు, గుంగ్‌లు ఈ రకంలోకి వస్తాయి. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో వీటిని నిర్వహిస్తారు. ఈ మార్కెట్లలో చాలా మంది మధ్యవర్తులు లేదా దళారులు పనిచేస్తూ ఉంటారు. ప్రస్తుతం ద్వితీయ మార్కెట్లు 4,145 ఉన్నాయి.
3. **అంతిమ మార్కెట్లు:** ఈ రకం మార్కెట్లు సాధారణంగా పెద్ద పట్టణాల్లో, నగరాల్లో ఉంటాయి. వీటి వ్యాపార పరిధి ఒక రాష్ట్రం అంతకంటే ఎక్కువ ప్రాంతాలకు విస్తరించి ఉండవచ్చు. ఇవి అంతిమంగా వస్తువును వినియోగదారులకు చేరవేసే మార్కెట్లు. అలాగే వ్యవసాయ ముడి పదార్థాలను ప్రాసెసింగ్ యూనిట్లకు చేరుస్తాయి.
4. **సంతలు:** ప్రముఖ యాత్రా స్థలాల్లో పండుగ దినాల్లో వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం కోసం సంతలు ఏర్పాటు చేస్తూ ఉంటారు. ఈ సంతల్లో పశువుల విక్రయం కూడా జరుగుతుంది.
5. **క్రమబద్ధ మార్కెట్లు:** మార్కెటింగ్‌లో అక్రమ పద్ధతులు, మోసాలు జరగకుండా రైతులకు సరైన ధరలు లభించే లక్ష్యంతో ఏర్పాటు చేసినవే క్రమబద్ధ మార్కెట్లు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి మార్కెట్లను నెలకొల్పడానికి చట్టాలు చేశాయి.
6. **సహకార మార్కెట్లు:** రైతులే సహకార సూత్రం ప్రాతిపదికన సహకార మార్కెటింగ్ సంఘాలు ఏర్పరచుకొని తమ ఉత్పత్తులను విక్రయం చేస్తే వారికి సరైన ధర లభిస్తుంది. దళారుల ప్రాబల్యం తగ్గుతుంది. భారత వ్యవసాయ రంగంలో పరిస్థితులకు, మార్కెటింగ్ సమస్యలకు సహకార మార్కెటింగ్ ఉత్తమ పరిష్కారం.

**భారత మార్కెటింగ్ వ్యవస్థలో లోపాలు**

- దశాబ్దాలుగా ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుని మార్కెటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుంది.
- గిడ్డంగులు, రవాణా సౌకర్యాల కొరత, పరపతి తగినంతగా లభించకపోవడం
- దళారీ వ్యవస్థ, మండీల్లో అక్రమ పద్ధతులు, నాణ్యత నిర్ణయించే వసతులు లేకపోవడం
- మార్కెట్ సమాచారం పంపణీలో లోపాలు, అధిక మార్కెట్ చార్జీలు మొదలైన లోపాలు రైతులకు ఇబ్బందికరంగా ఉండేవి.
- గ్రేడింగ్, ప్రామాణిక సౌకర్యాల కొరత, కొలతలు, తూనికల్లో లోపాలు.
- వ్యవసాయదారుల నిరక్షరాస్యత
- వ్యవసాయ పరపతి సదుపాయాలకు, మార్కెటింగ్ సదుపాయాలకు మధ్య సమన్వయం లేకపోవడం

**ప్రభుత్వం తీసుకున్న నివారణ చర్యలు**

- వ్యవసాయ మార్కెటింగ్‌లోని లోపాలను సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయి.

1. **గిడ్డంగుల సౌకర్యం:** ప్రభుత్వ, ప్రైవేటు, సహకార రంగంలో గిడ్డంగులు నిర్మించి క్రమంగా వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సామర్థ్యాన్ని పెంచడం జరిగింది. కేంద్ర గిడ్డంగుల సంస్థ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థలు, భారత ఆహార సంస్థల ఆధ్వర్యంలో అనేక గిడ్డంగులు నిర్వహిస్తున్నారు.
2. **రహదారుల నిర్మాణం:** దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాలకు రోడ్ల నిర్మాణం జరిగింది. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో రోడ్ల రవాణా సౌకర్యం పెంచారు. రైల్వేల సామర్థ్యం పెరిగింది. ప్రధాన మార్కెట్లను గ్రామాలకు కలుపుతూ లింక్ రోడ్ల నిర్మాణం జరిగింది. 2000 సంవత్సరంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ప్రారంభించారు. 500కు మించి జనాభా ఉన్న 1,60,000 నివాస ప్రాంతాలన్నింటికి రహదారి సౌకర్యం కల్పించడానికి ఈ పథకం ఉద్దేశించడం జరిగింది.
3. **గ్రేడింగ్, ప్రామాణీకరణ :** వ్యవసాయ ఉత్పత్తుల (గ్రేడింగ్, మార్కెంట్) చట్టం 1937 కింద నెయ్యి, పిండి, గుడ్లు మొదలైన వస్తువుల కోసం గ్రేడింగ్ స్టేషన్లు, ఏర్పాటు చేయడం జరిగింది. 2020, మార్చి నాటికి 224 రకాల వ్యవసాయ వస్తువులు, అనుబంధ వస్తువుల కోసం గ్రేడింగ్ నాణ్యతా ప్రమాణాలు నిర్ధారించారు. పప్పు ధాన్యాలు, తృణ ధాన్యాలు, ముఖ్యమైన నూనెలు, పండ్లు, కూరగాయలు మొదలైన ఉత్పత్తులకు కొన్ని సగం ప్రాసెసింగ్ చేసిన వస్తువులకు అగ్‌మార్క్ నాణ్యతా ప్రమాణాలు వర్తిస్తాయి. 30 రకాల ఆహార ధాన్యాలు, అనుబంధ ఉత్పత్తులకు 15 రకాల పండ్లు కూరగాయలు, 17 రకాల నూనెగింజలకు, 19 రకాల నూనెలకు, కొవ్వు పదార్థాలకు ప్రమాణాలు వర్తిస్తాయి.

- గ్రేడింగ్ చేసిన వ్యవసాయ వస్తువులపై అగ్‌మార్క్ గుర్తు ముద్రించడం జరిగింది. దీనికి సబంధించిన పరీక్ష నిర్వహించడం కోసం నాగపూర్‌లో కేంద్ర నాణ్యతా నియంత్రణ ప్రయోగశాల, ఇతర ప్రాంతాల్లో 11 ప్రాంతీయ ప్రయోగశాలలు ఏర్పాటు చేశారు. ముంబయి, న్యూఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, కాన్పూర్, కొచ్చి, గుంటూరు, అమృత్‌సర్, జైపూర్, రాజ్‌కోట్, భోపాల్ నగరాల్లో ఈ ప్రాంతీయ ప్రయోగశాలలున్నాయి. ఇవి వ్యవసాయ ఉత్పత్తుల రసాయన విశ్లేషణ, మైక్రో బయోలాజికల్ విశ్లేషణ చేస్తాయి. దేశంలో 1,410 గ్రేడింగ్ ప్రయోగశాలలు పనిచేస్తున్నాయి. వీటిలో 105 రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణలో ఉన్నాయి. 10 సహకార రంగంలో ఉన్నాయి.

**క్రమబద్ధ మార్కెట్లు:** 2020–21 ఆర్థిక సర్వే ప్రకారం వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ సంఘాల చట్టం కింద దేశవ్యాప్తంగా 7,320 క్రమబద్ధ మార్కెట్లు పనిచేస్తున్నాయి. వీటిలో 2,477 ప్రధాన మార్కెట్లు, 4843 ఉపమార్కెట్ యార్డులు. దేశంలో మొత్తం వ్యవసాయ ఉత్పత్తుల్లో 80 శాతం క్రమబద్ధ మార్కెట్ల ద్వారా విక్రయిస్తారు. వీటి వల్ల రైతులు వ్యాపారుల అక్రమ పద్ధతుల వల్ల మోసపోకుండా తమ పంటలను సరైన ధరకు విక్రయించి ప్రయోజనం పొందగలుగుతున్నారు.

**సహకార మార్కెట్లు:** వ్యవసాయ పరపతి, మార్కెటింగ్ సేవలను రెండింటినీ అందించేలా బహుళార్థక సహకార సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ స్థాయిలో నాఫెడ్ 1958 సంస్థ నెలకొల్పారు. దీని ద్వారా అనేక వ్యవసాయ వస్తువుల సేకరణ, పంపిణీ, ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్నారు. 1963లో నెలకొల్పిన జాతీయ సహకార అభివృద్ధి సంస్థ వ్యవసాయ వస్తువుల ఉత్పత్తి, ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్‌కు సంబంధించిన పలు కార్యక్రమాలను రూపొందిస్తుంది. వాటి అమలుకు విత్త సహాయం అందిస్తుంది. నిత్యావసర వస్తువులైన పంచదార, వంటనూనెలు, కంట్రోల్ వస్త్రం, కిరోసిన్, ఉప్పు, సాఫ్ట్‌కోక్‌లు, సర్వీస్ సహకార సంస్థల ద్వారా గ్రామ ప్రాంతాలకు అందుబాటులోకి వచ్చేలా పంపిణీ మెరుగుపరుస్తుంది.

**జాతీయ స్థాయి మండళ్లు:** రబ్బరు, కాఫీ, టీ, పొగాకు, సుగంధ ద్రవ్యాలు, కొబ్బరికాయలు, నూనెగింజలు, వంటనూనెలు మొదలైన అనేక రకాల వస్తువులకు ప్రత్యేకంగా జాతీయ స్థాయి మండళ్లను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జాతీయ పాడి పరిశ్రమల అభివృద్ధి మండలిని నెలకొల్పింది. వరి, పప్పు ధాన్యాలు, జొన్నలు, పత్తి, పొగాకు, నూనె గింజలు, చెరకు మొదలైన వస్తువుల కోసం ప్రత్యేక అభివృద్ధి మండళ్లను నెలకొల్పింది. అదేవిధంగా జీడిపప్పు కోసం ఎగుమతి అభివృద్ధి మండలిని ఏర్పాటు చేసింది.

**మార్కెట్ సర్వేలు:** ప్రభుత్వం వివిధ వ్యవసాయ వస్తువులకు సంబంధించి డిమాండ్, సప్లయ్, ధరల గురించి మార్కెట్లలో సర్వేలు నిర్వహించి సమాచారాన్ని ప్రచురిస్తుంది.

**మార్కెట్ సమాచారం:** మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తుల ధరల సమాచారాన్ని రేడియో, టెలివిజన్, పత్రికల ద్వారా రైతులకు తెలియజేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. శక్తిమంతమైన సాధనంగా రూపొందుతున్నది. రైతులకు వ్యవసాయ సంబంధ సమాచారం అందించడానికి కిసాన్ కాల్ సెంటర్ పథకాన్ని 2005, జనవరి నుంచి అమలు చేస్తున్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1551 ద్వారా ఈ కేంద్రాల నుంచి సమాచారం పొందవచ్చు. అగ్‌మార్క్ నెట్‌వర్క్ వ్యవస్థ ద్వారా ధాన్యాలు, పండ్లు కూరగాయలు, నూనెగింజలు, సుగంధ ద్రవ్యాలు, కోడి మాంసం, చేపలు , కాఫీ, టీ, పొగాకు మొదలైన అనేక రకాల ఉత్పత్తులకు సంబంధించిన వివిధ మార్కెట్ కేంద్రాల్లో అందిన పరిమాణం, రకం, కనిష్ఠ– గరిష్ఠ ధరలు మొదలైన సమాచారం ఆన్‌లైన్‌లో పొందవచ్చు.

- కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పనిచేసే వ్యవసాయ మార్కెటింగ్ తనిఖీ సంచాలకుల కార్యాలయం వ్యవసాయ మార్కెటింగ్ సమాచార వ్యవస్థ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తుంది. 3,244 మార్కెట్లు అనుసంధానం చేయబడ్డాయి. ఇది నిక్‌నెట్‌కు సంబంధించిన సమాచారాన్ని రోజువారీగా ఈ నెట్‌వర్క్ రైతులకు అందుబాటులో ఉంచుతుంది. జాతీయ వ్యవసాయ మార్కెట్ పటం ద్వారా పటం రూపంలో సమాచాన్ని అందిస్తుంది. వ్యవసాయ అధికారులు, రైతుల మార్కెటింగ్‌కు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ పటం, సమాచారం ఉపయుక్తంగా ఉంటుంది.
- **మార్కెటింగ్ తనిఖీ, పరిశోధన, శిక్షణ:** కేంద్ర ప్రభుత్వం జైపూర్‌లో జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సంస్థను 1988, ఆగస్టులో నెలకొల్పింది. వ్యవసాయ మార్కెటింగ్‌లో ప్రత్యేక శిక్షణ, పరిశోధన, విద్య, సలహా మొదలైన కార్యకలాపాలు నిర్వహిస్తుంది. జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ అట్లాస్‌కు అవసరమైన సమాచారాన్ని సేకరిస్తుంది.
- **మద్దతు ధర:** కొన్ని వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ సిఫారసుల మేరకు కనీస మద్దతు ధర ప్రకటిస్తుంది. ఈ ధర కంటే మార్కెట్ ధర తగ్గినప్పుడు భారత ఆహార సంస్థ రాష్ట్ర ప్రభుత్వాల నాఫెడ్ ఆ వస్తువులను మద్దతు ధర వద్ద కొనుగోలు చేసి రైతులకు నష్టం కలగకుండా నివారిస్తున్నాయి. పై విధంగా అనేక చర్యల ద్వారా వ్యవసాయ మార్కెటింగ్ మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

జీనియస్ పబ్లికేషన్స్

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఐకార్-ఎన్ఆర్‌సీఎంలో...

**హైదరాబాద్‌లోని ఐకార్-నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ మీట్ (ఎన్ఆర్‌సీఎం)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: యంగ్ ప్రొఫెషనల్, ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబర్ 24
- వెబ్‌సైట్: https://nrcmeat.icar.gov.in

### మేనేజ్‌లో పీజీ డిప్లొమా...

**హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్)లో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- ప్రోగ్రామ్: పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్)– పీజీడీ ఏబీఎం–2025–27
- అర్హతలు: అగ్రికల్చర్ డిగ్రీ లేదా అగ్రి అనుబంధ అల్లైడ్ సైన్సెస్‌లో కనీసం 45 శాతం మార్కులతో ఉత్తీర్ణతతోపాటు క్యాట్–2024లో వ్యాలిడ్ స్కోర్ కలిగి ఉండాలి.
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 10
- వెబ్‌సైట్: www.manage.gov.in

### ఐఎస్ఐలో..

**కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 24
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: స్టాటిస్టిక్స్, కంప్యూటర్ అండ్ కమ్యూనికేషన్ సైన్సెస్, ఆపరేషన్స్ రీసెర్చ్, ఎకనామిక్స్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 31
- వెబ్‌సైట్: https://www.isical.ac.in

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- పోటీపరీక్షల ప్రత్యేకం: కరెంట్ అఫైర్స్, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఆదాయపు పన్ను దినోత్సవాన్ని ఏటా ఎప్పుడు నిర్వహిస్తారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

**సెప్టెంబర్ 14 తరువాయి**

13. జాతీయ ప్రసార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఎప్పుడు జరుపుకొంటారు?
1) జూలై 21 2) జూలై 22
3) జూలై 23 4) జూలై 24

14. ఆర్థిక సర్వే 2023–24 ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం జీడీపీ వృద్ధి ఎంత ఉంటుందని అంచనా వేశారు?
1) 6.5–7% 2) 7.5–8%
3) 8.5–9% 4) 6–6.5%

15. పాలస్తీనా భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించడాన్ని చట్టవిరుద్ధమని ఏ అంతర్జాతీయ సంస్థ ప్రకటించింది?
1) ICJ 2) UN
3) WHO 4) NSS

| జవాబులు | | |
|---|---|---|
| 13.3 | 14.1 | 15.2 |




1. 2024, జూలైలో కింది వారిలో ప్లే స్పోర్ట్స్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరు ?
1. సానియా మీర్జా 2. విరాట్ కోహ్లీ
3. మేరీ కోమ్ 4. పీవీ సింధు
5. రన్విజయ్‌సింగ్
1) 1, 2 2) 2, 3
3) 1, 2, 4 4) 1, 3, 5

2. కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా గిరీష్ చంద్ర ముర్ము ఏ నగరంలో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆడిట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్‌ని ప్రారంభించారు?
1) న్యూఢిల్లీ 2) నగర్
3) ఇండోర్ 4) రాజ్‌కోట్

3. 2024, జూలైలో 2026 నాటికి విడుదల కానున్న దేశపు మొదటి ఫైనల్ అసెంబ్లీ లైన్ హెలికాప్టర్‌ను తయారు చేయడానికి టాటాతో ఏ కంపెనీ భాగస్వామ్యం కుదుర్చుకుంది?
1) ఎయిర్ బస్ 2) బ్లూ ఆరిజన్
3) బీఏఈ సిస్టమ్స్
4) లాక్‌హెడ్ మార్టిన్

4. బాల్టిక్ దేశ తదుపరి ప్రధానమంత్రిగా ఎవరు నియమితులయ్యారు?
1) కాజా కల్లాస్ 2) క్రిస్టీన్ మిచెల్
3) మనోలో మార్క్వేస్
4) నోయల్ క్విన్

5. 2024, జూలైలో విశేషమైన విజయాన్ని సాధించినందుకు వార్తల్లో కనిపించిన కుష్ మైనీ కింది వాటిలో ఏ క్రీడకు సంబంధించిన వారు?
1) Disc Throw 2) Sprint Race
3) Golf 4) Archery

6. షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ ఇటీవల చైనాలో అన్ని సభ్య దేశాలతో కలిసి తన మొదటి జాయింట్ యాంటీ టెర్రరిజం డ్రిల్‌ను నిర్వహించింది. అయితే ఎస్‌సీవోలో ఎన్ని సభ్యదేశాలు ఉన్నాయి?
1) ఏడు 2) ఎనిమిది
3) తొమ్మిది 4) పది

7. ప్రపంచంలోని మొదటి కార్బన్ ఫైబర్ హై–స్పీడ్ రైలు ఏ దేశంలో ఆవిష్కరించారు?
1) యూఎస్ఏ 2) చైనా
3) జపాన్ 4) రష్యా

8. ఆదాయపు పన్ను దినోత్సవాన్ని ఏటా ఎప్పుడు నిర్వహిస్తారు?
1) జూలై 22 2) జూలై 23
3) జూలై 24 4) జూలై 25

9. ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార నిగమ్ లిమిటెడ్ ఏ రాష్ట్రంలో గ్రీన్ చార్‌కోల్ ప్లానెట్‌ను ఏర్పాటు చేస్తుంది?
1) హర్యానా 2) ఉత్తరప్రదేశ్
3) అసోం 4) మహారాష్ట్ర

10. భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు ప్రధాన కోచ్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) గౌతమ్ గంభీర్
2) స్కాట్ ఫ్లెమింగ్
3) మనోలో మార్క్వెజ్
4) హరేంద్ర సింగ్

11. పర్యాటక వాహనాలు చెత్త సంచులను తీసుకెళ్లడాన్ని ఏ రాష్ట్రం తప్పనిసరి చేసింది?
1) అసోం 2) సిక్కిం
3) త్రిపుర 4) మేఘాలయా

12. శ్రామిక బసేరా పథకం ఏ రాష్ట్రం ప్రారంభించింది?
1) గుజరాత్ 2) కర్ణాటక
3) బీహార్ 4) హిమాచల్ ప్రదేశ్

13. దేశంలోని ప్రముఖ బీమా కంపెనీల్లో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్, 2024కి సంబంధించి గ్లోబల్ మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ ర్యాంకింగ్స్ ఏ స్థానాన్ని పొందిందని ప్రకటించింది?
1) 9 2) 8 3) 7 4) 6

14. కింది స్టేట్‌మెంట్లను పరిగణించి సరైనది గుర్తించండి.
1. 2024, జూలై 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన పదవి కాలంలో వరుసగా 7వ బడ్జెట్‌ను సమర్పించారు
2. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి బడ్జెట్ ఇది
3. రైతులు, వ్యవసాయ రంగానికి రూ.1.52 లక్షల కోట్లు కేటాయించారు
1) 1, 2 2) 2, 3
3) 1, 2, 3 4) 1, 3

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1.4 | 2.4 | 3.1 | 4.2 |
| 5.2 | 6.4 | 7.2 | 8.3 |
| 9.1 | 10.3 | 11.2 | 12.1 |
| 13.4 | 14.3 | | |

1. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలపై స్టీరింగ్ కమిటీ నుంచి ఇటీవల అనుమతి పొందిన పరందూర్ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) తెలంగాణ

2. శిక్షా సప్తాను పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం ఎప్పటినుంచి ఎప్పటి వరకు నిర్వహిస్తుంది?
1) జూలై 23 నుంచి 28 వరకు
2) జూలై 22 నుంచి 28 వరకు
3) జూలై 24 నుంచి 29 వరకు
4) జూలై 24 నుంచి 30 వరకు

3. అటల్ ఇన్నోవేషన్ మిషన్‌తో పాటు మరో ఏ సంస్థ గ్లోబల్ సౌత్‌లో జాయింట్ ఇన్నోవేషన్ ప్రోగ్రాంలను నిర్మించడానికి ఉద్దేశించిన లేఖపై సంతకం చేసింది?
1) Asia pasific Economic Co operation
2) World Trade Organaisation
3) International Monetary Fund
4) World Intellectual Property Organaisation

4. 2024–25 కాలానికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?
1) గౌరవ్ బెనర్జీ
2) బిభూతి భూషణ్ నాయక్
3) ప్రదీప్ సింగ్ ఖరోలా
4) శ్రీనివాస ప్రసాద్

5. ఇటీవల టెన్నిస్ టోర్నమెంట్‌లో నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన ఒలింపిక్ స్వర్ణ పతక విజేత యాండీ ముర్రే ఏ దేశస్థుడు?
1) యూకే 2) యూఎస్ఏ
3) బెల్జియం 4) జర్మనీ

6. ఇటీవల ఓటీటీ ప్లాట్‌ఫాంను ప్రారంభించిన ఈశాన్య రాష్ట్రం?
1) మణిపూర్ 2) మేఘాలయ
3) త్రిపుర 4) నాగాలాండ్

7. షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఇంటరాక్షన్ 2024 ఉమ్మడి ఉగ్రవాద వ్యతిరేక విన్యాసం ఎక్కడ జరిగింది?
1) ఉజ్బెకిస్థాన్ 2) బెలారస్
3) తజికిస్థాన్ 4) చైనా

8. భారత నౌకాదళం కోసం గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ ప్రారంభించిన మొదటి అధునాతన ఫ్రిగేట్ పేరు?
1) అగ్నిబాన్ 2) త్రిపుట్
3) విక్రాంత్ 4) శౌర్య

9. హన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2024 ప్రకారం భారతదేశ ర్యాంక్ ఎంత?
1) 82 2) 88 3) 89 4) 92

10. బీహార్ అసెంబ్లీ పేపర్ లీక్ నిరోధక బిల్లును ఆమోదించింది. ఇందులో నిందితులకు ఎన్ని సంవత్సరాల గరిష్ఠ శిక్ష విధిస్తారు?
1) 12 ఏళ్లు 2) 11 ఏళ్లు
3) 10 ఏళ్లు 4) 15 ఏళ్లు

11. మోంగ్లా ఓడరేవు టెర్మినల్ నిర్వహించడానికి భారతదేశం ఏ దేశంలో ఒప్పందం కుదుర్చుకుంది?
1) శ్రీలంక 2) ఇండొనేషియా
3) వియత్నాం 4) బంగ్లదేశ్

12. చర్మంతో రోబో ముఖాన్ని ఏ దేశ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు?
1) అమెరికా 2) జపాన్
3) రష్యా 4) ఫ్రాన్స్

13. 2025లో మొదటి ఒలింపిక్ ఇ–స్పోర్ట్స్ క్రీడలను ఏ దేశం నిర్వహిస్తుంది?
1) సౌదీ అరేబియా 2) ఫ్రాన్స్
3) అమెరికా 4) ఆస్ట్రేలియా

14. టోక్యోలో ఎస్ జైశంకర్, ఆంటోనీ బ్లింకెన్, పెన్నీ వాంగ్ పాల్గొనే క్వాడ్ విదేశాంగ మంత్రి సమావేశాన్ని ఎవరు నిర్వహిస్తారు?
1) Yoko Kamikawa
2) Toshimitsu Motegi
3) Fumio Kishida
4) Naruhito

15. హర్యానాలోని గురుగ్రామ్, ఫరీదాబాద్‌లో రెండు వేస్ట్ టు గ్రీన్ చార్‌కోల్ ప్లాంట్లను ఏ కంపెనీ ఏర్పాటు చేస్తుంది?
1) Larsen and Turbo
2) Mahindra and Mahidra Ltd
3) NTPC Vidyut Vyapar Nigam Ltd
4) Reliance Industries Ltd

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1.1 | 2.2 | 3.4 | 4.2 |
| 5.1 | 6.2 | 7.4 | 8.2 |
| 9.1 | 10.3 | 11.4 | 12.2 |
| 13.1 | 14.1 | 15.3 | |

1. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రతిపాదించిన కేంద్రబడ్జెట్ 2024–25లో అదనంగా ఎంత శాతం కస్టమ్స్ సుంకం నుంచి క్యాన్సర్ మందులకు మినహాయింపు ప్రకటించారు?
1) 2% 2) 3% 3) 4% 4) 5%

2. 2024–25 ఆర్థిక సంవత్సరానికి ఆటోమెటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ ఏటీపీ సిస్టం కవచ్‌ను ఇన్‌స్టాల్ చేయడానికి రైల్వే మంత్రిత్వ శాఖ ఎంత మొత్తాన్ని కేటాయించింది?
1) రూ.1112 2) రూ.1212
3) రూ.1312 4) రూ.1412

3. కేంద్ర బడ్జెట్ 2024–25లో అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను పెంచేందుకు ఎంత రూపాయల వెంచర్ క్యాపిటల్ ఫండ్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు?
1) రూ. 500 కోట్లు
2) రూ. 1000 కోట్లు
3) రూ. 1500 కోట్లు
4) రూ. 2500 కోట్లు

4. స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి న్యూఢిల్లీ మోడల్ స్కిల్ లోన్ స్కీమ్‌ను ప్రారంభించారు. కొత్త పథకం ప్రకారం, ఇంతకుముందు రూ.1.5 లక్షలుగా ఉన్న రుణ మొత్తం పరిమితిని ఎన్ని రూపాయలకు పెంచారు?
1) రూ. 2.5 లక్షలు
2) రూ. 3 లక్షలు
3) రూ. 5 లక్షలు
4) రూ. 7.5 లక్షలు

5. యూకే ఆధారిత హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ర్యాంకింగ్ ప్రకారం, ఎన్ని దేశాలకు వీసా–ఫ్రీ యాక్సెస్‌తో భారతదేశం 82వ స్థానంలో నిలిచింది?
1) 45 2) 49 3) 54 4) 58

6. డిజిటల్ క్రానిక్ కేర్ మేనేజ్‌మెంట్ కంపెనీ వన్‌కేర్‌ను అన్ని నగదు ఒప్పందాల్లో ఏ కంపెనీ కొనుగోలు చేసింది?
1) Tata AIG
2) ACKO
3) ICICI Lombard
4) HDFC ERGO

7. 2023–24 ఆర్థిక నివేదిక ప్రకారం రూ.1 బిలియన్ కంటే ఎక్కువ ఆదాయాన్ని నివేదించిన మొదటి ఫుట్‌బాల్ క్లబ్‌గా ఏ ఫుట్‌బాల్ క్లబ్ అవతరించింది?
1) Chelsea 2) Milan
3) Real Madrid
4) Dallas Cowboys

8. ముంబై క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?
1) Shikar Dhawan
2) Ajinkya Naik
3) Rishi Grover
4) Ashish Shelar

9. కౌంటర్ విడుదల చేసిన వార్షిక బ్రాండ్ ఫుట్‌ప్రింట్ రిపోర్ట్ తాజా ఎడిషన్ ప్రకారం ఏ బ్రాండ్ ఎక్కువగా ఎంపిక చేయబడి ఇన్–హోమ్ బ్రాండ్‌గా కొనసాగుతోంది?
1) అమూల్ 2) బ్రిటానియా
3) క్లినిక్ ప్లస్ 4) పార్లే

10. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, అప్‌గ్రేడ్ చేసిన స్టీల్ ఇంపోర్ట్ మానిటరింగ్ సిస్టం 2.0 పథకాన్ని ప్రారంభించారు? ఆయన ఏ నియోజకవర్గం?
1) Sambalpur, Odisa
2) Dibrugarh, Assam
3) Mandya, Karnataka
4) Gaya, Bihar

11. ఇటీవల, మ్యాన్‌కైండ్ ఫార్మా అడ్వెంట్ ఇంటర్నేషనల్ నుంచి కొనుగోలు చేయనున్నట్లు ఏ కంపెనీ ప్రకటించింది?
1) బయోకాన్ 2) సిప్లా
3) లుపిన్ 4) భారత్ సీరమ్స్

12. భారతదేశం 500వ కమ్యూనిటీ రేడియో స్టేషన్ ఎక్కడ ప్రారంభించింది?
1) శ్రీనగర్ 2) డెహ్రాడూన్
3) ఐజ్వాల్ 4) రాంచీ

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1.2 | 2.1 | 3.2 | 4.4 |
| 5.4 | 6.2 | 7.3 | 8.2 |
| 9.4 | 10.3 | 11.4 | 12.3 |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639

